క్లుప్తంగా

సంక్షేమ పథకాలు వివరించాలి



సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న మండల కన్వీనర్

సంతమాగులూరు (అద్దంకి రూరల్): వలంటీర్లు, బూత్ కమిటీ సభ్యులు ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, వారికి లభించిన లబ్ధిని వివరించాలని సంతమాగులూరు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కై పు మహేష్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తంగేడుమల్లి గ్రామంలో 'మేము సిద్ధం–మాబూత్ సిద్ధం' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మండల, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యద్దనపూడి ఎస్సై బాధ్యతల స్వీకరణ



యద్దనపూడి: మండల నూతన ఎస్సై జీవీ చౌదరి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్సై నాగశ్రీనును బాపట్ల వీఆర్‌కు బదిలీ చేశారు. అనంతరం ఎస్సై జీవీ చౌదని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

సీఏఏకు వ్యతిరేకంగా ర్యాలీ



బొమ్మల సెంటర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

పర్చూరు (చినగంజాం): పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) 2019కు వ్యతిరేకంగా పర్చూరు బొమ్మల సెంటర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ మండల కార్యదర్శి కే శ్రీనివాసరావు నాయకత్వంలో జరిగిన ర్యాలీలో సీఏఏకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముస్లింలకు వ్యతిరేకంగా ఉన్న ఈ చట్టాన్ని అమలు చేయడం చట్ట విరుద్ధమన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బండారు చినదాసు, మత్తే డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

కారు బోల్తా, ముగ్గురికి గాయాలు

అద్దంకి రూరల్: టైరు పేలి కారు అదుపు తప్పటంతో ఒకే కుటుంబంలోని ముగ్గురు గాయలపాలయ్యారు. ఈఘటన గురువారం మండలంలోని బలరామకృష్ణపురం వద్ద చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు.. దర్శి మండలం ఉల్లగల్లు గ్రామానికి చెందిన ఆంజనేయులు కుటుంబ సభ్యులతో కలిసి కారులో కొండపి నుంచి అద్దంకి మీదుగా ఉల్లగల్లు వెళ్తుండగా మండలంలోని బలరామకృష్ణపురం గ్రామ సమీపంలోకి వచ్చేసరికి కారు టైరు ఒక్కసారిగా పేలింది. దీంతో కారు పొలాల్లోని దూసుకుపోయింది. ఈప్రమాదంలో కారులో ముగ్గురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

పరీక్ష సామగ్రి పంపిణీ



పరీక్ష సామగ్రి అందజేసిన రోటరీ సభ్యులు

ఇంకొల్లు(చినగంజాం): రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ ఆధ్వర్యంలో ఇంకొల్లులో పదవ తరగతి విద్యార్థులకు గురువారం పరీక్ష సామగ్రి అందజేశారు. క్లబ్ అధ్యక్షులు కరి కమలేశ్వరరావు ఆర్థిక సహకారంతో గంగవరంలోని వలేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు అవసరమైన ప్యాడ్, పెన్సిల్, స్కేలు, కలం తదితర సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నార్నే సుమలత, రాధ, విజయలక్ష్మి, జానకి, జయశంకర్, కృష్ణవేణి పాల్గొన్నారు.

రేపు వలపర్లలో వాసవీ మాత విగ్రహ ప్రతిష్ట

మార్టూరు: మండలంలోని వలపర్ల గ్రామంలో శనివారం ఉదయం వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు కొల్లిపర పూర్ణచంద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దాతల సాయంతో నిర్మించిన ఆలయంలో నిర్వహించనున్న ప్రతిష్ఠ కార్యక్రమానికి భక్తులు విరివిగా పాల్గొని అన్నప్రసాదాలు అందుకుని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

క్రైస్తవ కళాకారులకు అండగా ఉంటా..



క్రైస్తవ కళాకారులు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న సమన్వయకర్త వెంకటేష్



చిన్నారులతో కలిసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కరణం, వెంకటేష్

- నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్

చీరాల టౌన్: దేవుని పరిచర్యలో భాగంగా క్రైస్తవ ప్రార్థనా మందిరాల్లో ప్రార్థన గీతాలు, సంగీత వాయిద్య పరికరాలను వాయిస్తున్న క్రైస్తవ కళాకారులకు అండగా నిలుస్తానని చీరాల వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్ హామీ ఇచ్చారు. గురువారం పట్టణంలో చీరాల నియోజకవర్గస్థాయి క్రైస్తవ కళాకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన సమన్వయకర్త వెంకటేష్ మాట్లాడుతూ చీరాల ప్రాంతంలో ప్రాచుర్యం కలిగిన క్రైస్తవ ప్రార్థన మందిరాలు ఉన్నాయని వీటిలో క్రైస్తవ గీతాలు ఆలపిస్తున్న క్రైస్తవ కళాకారులు చేస్తున్న సేవ అమోఘమన్నారు. నియోజకవర్గంలో ఉన్న క్రైస్తవ కళాకారులకు ఉన్న సమస్యలను పరిష్కరించి వారికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మ్యూజిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పిల్లి జక్రయ్య, సెక్రటరీ సునీల్‌బాబు, జాయింట్ సెక్రటరీ మన్నవ ఆనంద్‌పాల్, చింతా మల్లీశ్వరరావు, తదితరులు ఉన్నారు.

చీరాల అభివృద్ధే ప్రధాన ధ్యేయం

చీరాల టౌన్: చీరాల నియోజవర్గమే మా ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్ పేర్కొన్నారు.మండలం విజయనగర్ కాలనీ గ్రామ పంచాయితీ పరిధిలో రూ.49 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనం, ప్రహరీ నిర్మాణం, విజయనగర్ కాలనీ ఆర్చి నుంచి రైల్వే గేటు వరకు రూ.28 లక్షలతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభించారు. అలాగే విజయనగర్ కాలనీ పంచాయితీలో రూ.2. 95 కోట్లతో ఈ ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరిం వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శోభారాణి, పంచాయితీరాజ్ డీఈ శేషయ్య, పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాల రెడ్డి, చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు,రాష్ట్ర మహిళ జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత రాజశేఖర్, పీఏసీఎస్ బోయిన కేశవులు, ఎంపీటీసీ తేళ్ల రూబీ సుభాషిణి, తేళ్ల మోషే,తేళ్ల రాంబాబు, తేళ్ల పెద్ద రాంబాబు, సురుపాటి బుజ్జి, దుడ్డు మార్క్, దుడ్డు సుందరరావు, నూనె అమ్మయ్య, నూనె సురేష్, దుడ్డు లక్షయ్య, బుర్ల మురళి,నాదెండ్ల కోటేశ్వరరావు, పృథ్వీ, ధనుంజయ, చప్పిడి రామచంద్రరావు, పర్వతనేని శ్రీనివాసరావు, షేక్ మస్తాన్, మామిడాల రాములు, జనరల్ సెక్రటరీ చిలుకోటి శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వెంకటేష్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న నూతన కమిషనర్ చక్రవర్తి

వెంకటేష్‌ను కలిసిన నూతన కమిషనర్

చీరాల: చీరాల పురపాలక సంఘానికి నూతన కమిషనర్‌గా నియమితులై బయ్యతలు స్వీకరించిన కె.చక్రవర్తి గురువారం చీరాల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కరణం వెంకటేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. చీరాల మున్సిపాలిటీలోని 33 వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి, పెండింగ్ పనులపై నూతన కమిషనర్‌కు వెంకటేష్ పలు సూచనలు చేశారు. అలానే నూతన కమిషనర్‌ను మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు.



రేణింగవరంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందిస్తున్న నాయకులు



అద్దంకిలో సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న నాయకులు

సీఎం రిలీఫ్ ఫండ్‌తో బాధితులకు ఊరట

జే.పంగులూరు: బాధితులకు వైఎస్సార్ పార్టీ తరుపున మన అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయ కర్త పాణం చిన హనిమిరెడ్డి ఎప్పుడు అండగా ఉంటాడని మండల నాయకుడు బిజ్జం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు అన్నారు. మండల పరిధిలోని రేణింగవరం పార్టీ కార్యాలయంలో బుధవారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. లబ్ధిదారుల్లో బూదవాడ గ్రామానికి చెందిన పులకండం అంజమ్మ రూ. 20 వేలు, అలవలపాడు గ్రామానికి చెందిన పీర్ల జయరామయ్య కు రూ. 46 వేలు, షేక్ జబీర్ రూ. 26 వేలు, నూజిళ్లపల్లి గ్రామానికి చెందిన కొల్లి ఆంజనేయులకు రూ. 20 వేల చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం రేణింగవరం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల నాయకుడు గాదే బ్రహ్మారెడ్డి, రేణింగవరం సర్పంచ్ హరిప్రసాద్‌రెడ్డి, ముప్పవరం సర్పంచ్ సాంబశివరావు, ఎంపీటీసీ సభ్యులు గంగాధర్, కాశిరెడ్డి, ప్రచార కమిటీ అధ్యక్షుడు ఎల్వీ కృష్ణారెడ్డి, బూదవాడ సొసైటీ అధ్యక్షుడు పులకండం అంజిరెడ్డి, రైతు సంఘం నాయకులు రామాంజినేయులు, పంగులూరు నాయకులు ముప్పనేని శ్రీనివాసరావు, నాగబోయిన తిరపతయ్య, రావూరి శ్రీను, కోఆప్షన్ సభ్యులు ఖాశీ, నూజిళ్లపల్లి సొసైటీ అధ్యక్షులు దూళిపాళ హరిబాబు, రామారావు, గొట్టిపాటి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: అద్దంకి, బల్లికురవ మండలాలోని బాధితులకు గురువారం అద్దంకిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అద్దంకి మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ పానెం శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకుడు నరసింహారెడ్డి సీయం సహాయ నిధి చెక్కులు అందజేశారు. అద్దంకి మండలం తిమ్మాయపాలెం గ్రామానికి చెందిన వడ్లమూరి శ్రీనివాసరావుకు రూ. 18 వేలు, కడియాల సుభాషిణికి రూ. 20 వేలు, వెంపరాల గ్రామానికి చెందిన కమ్మ విజేతకు రూ. 60 వేలు, బల్లికురవ మండలం కొమ్మినేని లింగారావుకు రూ. 35 వేల చెక్కును అందజేశారు.

బల్లికురవలో ప్రతిష్ట వేడుకలు



పూజలందుకున్న వరసిద్ధి వినాయకుడు

బల్లికురవ: బల్లికురవలో వరసిద్ధి వినాయకుడి ప్రతిష్ట 16 రోజుల పండగ వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. బల్లికురవ నుంచి చెన్నుపల్లి వెళ్లే రోడ్డుకు దక్షిణ భాగంలో వినాయకుడి ఆలయాన్ని నిర్మించి ఫిబ్రవరి 28న ప్రతిష్ట మహోత్సావాలు నిర్వహించారు. అర్చకులు చింతలపాటి హరి సూర్య సుబ్రహ్మణ్య సిద్ధాంతిచే గణపతికి పంచామృతాలతో అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేపట్టారు. వేడుకల్లో భాగంగా ఆలయం వద్ద పొంగలిపెట్టి స్వామి వారికి నివేదించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ చేపట్టారు.

భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి

కారంచేడు: వాడరేవు–పిడుగురాళ్ల ప్రధాన రహదారిలో నేషనల్ హైవే 167–ఏ కింద పంట పొలాలు కోల్పోతున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విదాలుగా ఆదుకుంటుందని చీరాల ఆర్డీఓ సూర్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రం కారంచేడు గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామసభలో రైతులతో మాట్లాడారు. మొదటి విడతలో కారంచేడు ప్రాంతంలో సుమారు 67.047 ఎకరాల విస్తీర్ణంలో రహదారి నిర్మాణ పనులు చేపట్టాల్సిన భూముల రైతులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారాలు అందించామన్నారు. రెండో విడతలో కారంచేడు గ్రామంలోని రైతుల నుంచి సుమారు 12.04 ఎకరాల విస్తీర్ణంలోని సాగు భూములను రోడ్డు నిర్మాణం కోసం తీసుకుంటామన్నారు. ఆయా రైతులను ఆయన పిలిపించి ఎంత మొత్తంలో నష్ట పరిహారం అందుతుందో ఆయన వివరించారు. కార్యక్రమంలో కారంచేడు తహసీల్దారు పీ మెహర్‌కుమార్, రీసర్వే డీటీ ఎస్ అరుణ, మండల సర్వేయర్ సత్యన్నారాయణ, ఇన్‌చార్జ్ ఎంఆర్‌ఐ ఎస్‌వీ రామారావు, వీఆర్‌ఓ విమోచన, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



పెద్దివారిపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది



వేటపాలెంలో చిన్నారి బరువు కొలుస్తున్న సీడీపీవో సుచిత్ర

యద్దనపూడి: అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు తీసుకోవటం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీహెచ్ సుజాత అన్నారు. పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా మండలంలోని పడమర పెద్దివారిపాలెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారం లోపం లేకుండా చూసేందుకు పోషణ్‌పక్వాడా కార్యక్రమాన్ని మార్చి 23 వరకు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వేటపాలెం: గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీవో ఎం సుచిత్ర పేర్కొన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో వేటపాలెం సెక్టార్ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమం గురువారం నిర్వహించారు. రక్తహీనతతో ఉన్న గర్భిణు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎస్ పుష్పవల్లి, కార్యకర్త భార్గవి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతిదేవి విగ్రహావిష్కరణ



సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరణ చేస్తున్న అతిథులు

చీరాల టౌన్: పట్టణంలోని విఠల్‌నగర్‌లోని ఎస్ఏఆర్ఆర్ఎం హైస్కూల్‌లో గురువారం సరస్వతిదేవి విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి చీరాల డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఆర్.శ్రీనివాసులు హాజరై విగ్రహావిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పే హైస్కూల్లో సరస్వతి విగ్రహం ఆవిష్కరణ చేయడం శుభ పరిణామమన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆరె గిరిధర గోపాలకృష్ణారెడ్డి, విగ్రహ దాతలు, పూర్వ విద్యార్థులు గౌతమీ విద్యాసంస్థల డైరెక్టర్ ముట్టే వెంకటేశ్వర్లు, చిప్పలపల్లి రవి, అందె కుమార్, స్కూల్ హెచ్ఎం వీరాంజనేయులు సిబ్బంది ఉన్నారు.

రేపు ఉచిత కంటి వైద్యశిబిరం

యద్దనపూడి: మండల కేంద్రం యద్దనపూడి గ్రామంలో 16వ తేదీ శనివారం కారంచేడు ఎల్వీప్రసాద్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితకంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి ప్రతినిధి సామ్రాజ్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకుడు రావూరి వేణుబాబు సహకారంతో నిర్వహించే శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు, కళ్లజోళ్లు అందజేస్తారన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు శిబిరం నిర్వహిస్తారన్నారు. శిబిరానికి వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్‌కార్డు, ఫోన్ నంబర్ తప్పనిసరిగా తీసుకొని రావాలని కోరారు.

విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

వేటపాలెం: సెయింట్ ఆన్స్ పాలిటెక్నిక్ కళాశాల్లో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో ఐదుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు గురువారం తెలిపారు. ఒంగోలు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల్లో గోద్రేజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ వారిచే పాలిటెక్నిక్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ డ్రైవ్‌లో 31 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికకాగా సెయింట్ ఆన్స్ పాలిటెక్నిక్ నుండి ఐదుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాల రావు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను డిప్లమా డిప్యూటీ డైరెక్టర్ కె విజయ భాస్కర్‌రెడ్డి, ఎస్ పూర్ణచంద్రరావు అభినందించారు.

మృతుల కుటుంబాలకు నగదు సాయం



నగదు సాయమందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

చినగంజాం: మండల కేంద్రం చినగంజాంలోని అంబేద్కర్ నగర్, ఇస్లాంపేటలో ఇటీవల మృతి చెందిన కొలకలపూడి లక్ష్మమ్మ, షేక్ ఖాసింబీ ఆకస్మిక మరణంతో వారి కుటుంబాలకు నియోజక సమన్వయ కర్త యడం బాలాజీ సానుభూతి తెలియజేశారు. ఇరువురు కుటుంబాలకు యడం చినరోశయ్య ట్రస్ట్ ద్వారా ఆయన ఒక్కొక్క కుటుంబానికి రూ 5 వేలు చొప్పున అందజేశారు. ట్రస్ట్ సభ్యుడు కొరబండ సురేష్ ఆయా కుటుంబాలను స్వయంగా కలిసి వారిని పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మేడికొండ బాబురావు, కందుల విజయబాబు, షేక్ మహ్మద్‌షా, పఠాన్ బాబు, షేక్ కరిముల్లా, పఠాన్ సైదా, సలగల సురేష్, బొనిగల తిమోతి, టీ తిరుపతిరావు, మేకతోటి సామ్యేలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు అధికారులు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న ఈఆర్వో రవీందర్

చినగంజాం: ఎన్నికల నిర్వాహణ కోసం అధికారులు సమాయత్తం కావాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ డివిజన్ అధికారి గంధం రవీందర్ అన్నారు. పర్చూరు అద్దంకి నాంచారమ్మ కళ్యాణ మండపంలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలు తీరు గురించి ఈవీఎం, వీవీపీటీల పనివిధానం గురించి శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడమే ధ్యేయంగా అధికారులు, బీఎల్వోలు పనిచేయాలని తెలిపారు. ఎటువంటి అసాంఘీక చర్యలకు తావులేకుండా పోలీసులు, అధికారులు తగుచర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల నిర్వాహణలో అధికారులు విధుల పట్ల ఎలాంటి అలసత్వ వైఖరి అవలంభించినా కఠినమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఎన్నికల సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామగ్రిని జాగ్రత్తగా కనిపెట్టుకొని ఉండాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతు



జవాన్లతో కవాతు నిర్వహిస్తున్న సీఐ, ఎస్సై

బల్లికురవ: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా స్వేచ్ఛాయుత వతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖచే సమస్యాత్మక గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్నట్లు సంతమాగులూరు సీఐ నరసింహారావు అన్నారు. గురువారం మండలంలోని ఉప్పుమాగులూరు. వేమవరం, బల్లికురవలో వైదన గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లోని సమస్యలను పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో బలికురవ ఎస్సై నాగశివారెడ్డి పోలీస్ సిబ్బంది, బీఎస్ఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.

ఈ–క్రాప్ తుది జాబితా ప్రచురణ



ఈ–క్రాప్ పంట తుది జాబితా పరిశీలిస్తున్న ఏవో

అద్దంకి రూరల్: రబీలో ఈ–క్రాప్ నమోదు చేసుకున్న రైతుల తుది జాబితాలను ఆయా రైతు భరోసా కేంద్రాల వద్ద ప్రచురించినట్లు మండల వ్యవసాయాధికారి కొత్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. గురువారం మండలంలోని శింగరకొండపాలెంలో 173 మంది రైతులతో ప్రచురించిన తుది జాబితాను ఆయన పరిశీలించారు. మండలంలో 2980 మంది రైతులు 7895 ఎకరాల్లో ఈ–పంట నమోదు చేశామని వివరించారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ



శిక్షణ ఇస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

పర్చూరు (చినగంజాం): పర్చూరు డివిజన్ పరిధిలోని మండలాలు పర్చూరు, ఇంకొల్లు, కారంచేడు, యద్దనపూడి మండల మహిళా సమాఖ్యల కృషి సఖిలకు ప్రకృతి వ్యవసాయంపై వంకాయలపాడు రైతు భరోసా కేంద్రంలో గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ విధానాలైన నేల సారవంతం చేయడానికి అవసరమైన పద్ధతులు, నీటీ యాజమాన్యం, తక్కువ నీటితో పంటలు పండించే విధానం, పురుగులు, తెగుళ్లను ఎలా నియంత్రించాలి, బహుళ పంటలు, అంతర్ పంటలు వేయడం వలన లాభాలు, ఏటీఎం మోడల్ ఏ గ్రేడ్ మోడల్, డ్రాట్ ప్రూఫింగ్ మోడల్ వలన రైతులకు కలిగే లాభాలు, నాటు విత్తనాలు వాడటం వలన లాభాలు గురించి వివరించారు. మాస్టర్ ట్రైనర్ సీహెచ్ అప్పారావు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం మోహన్, వెంకటస్వామి, ఐసీఆర్పీలు కృషి సఖిలు పాల్గొన్నారు.